ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం 27 డిసెంబరు 2018 16 పేజీలు

# నేటినుంచి జేఎన్‌టీయూకేలో దశాబ్ది వేడుకలు

**కాకినాడ (భానుగుడి సెంటర్), న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూకే ఏర్పాటై పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో గురువారం నుంచి రెండ్రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. విశ్వవిద్యాలయ డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్, కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖల సంయుక్త ఆధ్వర్యంలో టెక్నో ఫెయిర్ నిర్వహిస్తున్నామని రిజిస్ట్రార్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా వేడుకలను ప్రారంభిస్తారన్నారు. టెక్నో ఫెయిర్‌లో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల ఇంజినీరింగ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆవిష్కరణలు, స్టార్టప్ ప్రోగ్రామ్‌లు, ప్రాజెక్టులను సందర్శించి సూచనలు ఇస్తారన్నారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రంలోని జేఎన్‌టీయూకే అనుబంధ కళాశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు 150 ప్రాజెక్టులను ప్రదర్శించనున్నామని ఆయన తెలిపారు.